# ★ టెన్షన్
# ★ టెంపర్
# ★ టెక్నిక్

శ్రీ
కవికొండల వెంకటరావు.

## టెన్షన్

(1) శాస్త్రుల్లవారు పురాణం చెప్పడం అయిపోయింది. అమ్మలక్కలూ, ఆరిందామగాళ్లూ అంతా వొగ్గుంపుగా ఇవల కొచ్చేస్తున్నారు ఓమగాడో అక్కమ్మ బుజంమీద చెయ్యేసి, చటక్కన నాలిక కరుచుకుని, గుమ్మం ఇవలకు పడి ముందు తొక్కుకు పోతున్నాడు. ఆ అక్కమ్మ "వోరి! వీడిల్లు నల్లకాడుగాను. వీనికేం వినాశకాలం వచ్చింది? బ్రాహ్మడే వాడు?" అంది. కూడా వున్న ఆవిడ "ఈరోజుల్లో బ్రాహ్మడో మఱొహడో చెప్పగలము టే! ఒకొక్క సూద్రాడున్నాడా బ్రాహ్మణ్ణి మించివుంటాడు. ఆమాటకొస్తే ఒకొక్క మాదిగాడు బ్రాహ్మడికంటె ఎక్కువ వర్చస్సు కలిగివుంటూ వున్నాడు. అందుకే పూర్వం మనవాళ్లు అడక్కుండానే కులంపేరూ అసలు పేరూ చెప్పాలి అని శాసించారు. ఇప్పుడే శాసనం లేదు" అంది. అక్కమ్మ బుజం తడుముకుని, చెయి పైపు దగ్గఱ కడుక్కొని ఇంటికిపోయి గుడ్డ విప్పుకుని, చన్నీళ్లస్నానం చేస్తూ, శరీరమంతా శుభ్రంగా తోముకునేదాకా ఆ పురాణ శ్రవణయొక్క టెన్షన్ ఆలాగే వుంది.

(2) <u>సినీమా టెన్షన్</u>:-సినీమా హాల్లో భర్తను భార్య:-"ఏమండీ! ఎందుకండీ ఇంట ర్వ్యాల్సులో లైట్లు వెలిగిస్తారు?"

భర్త:-ఇందాకట్నుంచీ చీకట్లో చూచిన టెన్షన్ పోవడానికి

భార్య: "అయితే చీకట్లో టెన్షన్గా వుండి వెల్తురులో నడళిస్తుందండీ!"

(3) <u>బస్సు టెన్షన్</u>:-జనం వొత్తిడిగా ఎక్కిన బస్సునుండి దిగుతూ ఓ సోల్మానార్కు బొమ్మక్క—"శుభ్రంగా వాళ్లిష్టం వచ్చినట్లూ నలిప్పారేశారు. దిక్కుమాల్ని బస్సుగాని." [అని పవిటచెంగు సర్దుకుంటూ దిగుతూ వుంటుంది]. కూలో డావిడ మూట యువతలకు లాగుతూ "ఏంటండమ్మా?" అని ప్రశ్న వేస్తాడు. బొమ్మక్క "ఏమీ కావురా! కొబ్బరికాయలు" అనిలోలో నవ్వుకుంటుంది.

★

## టెంపర్.

(1) <u>రైల్వే టెంపర్</u>:--బండి స్టేషన్‌లో ఆగింది. ఎక్కేజనం దిగేజనం హడావిడి బడుతున్నారు. ఓ పెట్టెలో లోపల తలుపు నానుక్కూర్చున్న వాడు, ఆవల తలుపు తోస్తూన్న మనిషిని "స్టుపిడ్! బుద్ధి లే! చోటులేదంటూంటే!" తలుపు తోసిన మనిషిగాక వాని కవతలగా వున్న మరో ప్యాసెంజరు లోపలమనిషి గొంతు కానవాలుపట్టి "మావయ్యా! ఎందాక పోతున్నావు? నేనూ నిడదవోల్దాకా వస్తూ వున్నాను."

లోపలమనిషి: "రా! తలుపు తీస్తున్నా! ఈ బండిలో ఖాళీగానే వుంది. ఇదంతా చోటేరా!"

(2) ఎలెక్షన్ టెంపర్:-ఒక పార్టీమనిషి: "మా వాడు నెగ్గుతాడురా! తప్పకుండా నెగ్గుతాడురా! తప్పకుండా నెగ్గుతాడురా!" రెండో పార్టీమనిషి "రాస్కెల్! యింకా అదే పేలాపన పేల్తూవున్నావు! మావాడు నెగ్గుతాడు, వెధవా! మావాడు నెగ్గుతాడు."

మూడోపార్టీ తాలూకు కాండిడేటు పైయిద్దర్నీచూచి "అయ్యలారా! మీ రిద్దరూ మీమీవోట్లు వాగ్దానముచేసిన రీతిగా నాకే వేయించారని నమ్ముతాను".

(3) మార్కెట్టు టెంపర్:-వంకాయలమ్మే వాడు- "కొన్నావు లేవయ్యా!"

కొనే బేరగాడు "అమ్మావులే!" అని యిద్దరూ కలియ బడతారు. వాళ్ళిద్దరి గలభాచూచి పోలీసు అతను దగ్గరకు పోతాడు. అమ్మేవాడు పోలీసువాని చేతికి రెండు వంకాయలు అందిచ్చి సలాము పెడతాడు. కొనేవాడు పోలీసు వానికి రెండుడబ్బులు దర్శించి సలాము పెడతాడు.

★

## టెక్నిక్.

(1) పెయింటింగు టెక్నిక్:—మేస్టరుగారితో ప్యూపిల్: "మేస్టర్‌గారూ, ఈ తోక ఎలా గండీ వెయ్యడం? ఇలావేస్తే మునుసుకుపోతుంది. అలావేస్తే యీడిస్తుంది!"
మేస్టర్. "రెండు పెన్సిళ్ళమధ్యనా పెట్టి తిన్నగా లాగరా అదే వస్తుంది."

(2) మ్యూసిక్ టెక్నిక్:-"ఆమె ఏస్థాయిలో పాడిందంటారు?" "పంచమస్థాయిలో"
"అందుకే అంత డిప్రెస్డుగా వుంది."

(3) పొయెటిక్ టెక్నిక్:—మనశ్శుద్ధితో తెలిసికొందామని విమర్శకుడు "నీ భావం ప్రోజులో పుడుతుందా? వెర్సులో పుడుతుందా?
రససిద్ధి పొందినకవి: "ప్రేమేనా? అది హృదయంలో పుడుతుంది."


## హస్తరేఖాశాస్త్రము.



విశదముగా తెలియగల 300 చిత్రములతోగూడి స్త్రీలు బాలురు సైతము చదువుట కనుకూలించు తేట తెల్లంమగు నాంధ్ర వచనరూపమగు నీగ్రంధముచేత ఆయువు వివాహలాభము, గుణము, శక్తి, బుద్ధి అదృష్టము, సంతానము, లౌకిక సుఖము వ్యాజ్యము. శక్తి ఐశ్వర్యము, గండము, జయము, వ్యాధి, ఋణము, అపాయము, మోసము, జ్ఞానము, దుఃఖము, కార్యసిద్ధి, దయ మరణము మొదలగు ననేక విషయములను సులభముగా తెలిసికొన వచ్చును. ఇంకను, విధిప్రేరణము, జీవిత రహస్యములను తెలియజేయుటకై గల్గు సాధనంబు లన్నింటిలోను యిది యగ్రస్థానంబును వహించియున్నది. భూత భవిష్య ద్వర్తమానంబులని చెప్పబడు త్రికాల వృత్తాంతంబులను తెలియుటకు ఈ గ్రంధము కల్పవృక్షము వంటిదని దీని నామూలాగ్రము ఒక్కమారు చదువువారే చెప్ప సాహసింతురనుట నెంతయు సందియంబు లేదు. దీని వెల 2-0-0.

సౌకారుపేట, ఆనందబోధిని ఆఫీసు. మదరాసు.